

మంత్రుల అండతోనే తిరంగా యాత్రపై దాడి 3 లో

# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )



నేనున్నా... అధైర్య పడకండి 3 లో

Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :146 | సోమవారం 26 మే 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## యుద్ధకాంక్ష భారత్‌కు లేదు

### 'ఆపరేషన్ సిందూర్' తప్పనిసరి..: శశిథరూర్



2 లో

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్తాన్ మద్దతును ఎండగట్టేందుకు శశిథరూర్ నేతృత్వంలోని దౌత్య బృందం యూఎస్ వెళ్లింది. న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'పై ప్రశంలు కురిపించారు. తాను ప్రభుత్వం కోసం పనిచేయడం లేదని, ప్రతిపక్షంలో ఉన్నానని గుర్తుచేసిన ఆయన.. పాకిస్తాన్‌ను బలంగా, అదే సమయంలో తెలివిగా దెబ్బ కొట్టాల్సిన అవసరం వచ్చిందని, భారత్ అదే చేసిందని తేల్చిచెప్పారు. మే 7వ తేదీన భారత దళాలు చాలా కచ్చితత్వంతో దాడులు చేసి 9 టెర్రరిస్ట్ స్థావరాలను ధ్వంసం చేశాయని చెప్పారు.

## కేసీఆర్ ఉంటేనే కేటీఆర్, కవిత - జగ్గారెడ్డి



- కవిత లేఖ బీజేపీకి ప్లస్
- కవిత తన కొమ్మను తానే నరికుకుంది
- కవితకు తన తండ్రి కేసీఆర్ గురించి అవగాహన లేదు - జగ్గారెడ్డి

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖపై కాంగ్రెస్ నాయకులు జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత లేఖ తో నష్టం జరుగుతుంది అనేది వారి కుటుంబ వ్యక్తిగత అంశం. కేసీఆర్ ఉంటేనే కేటీఆర్, హరీష్ రావు, కవిత లీడర్లు అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ను దేవుడు అంటూనే దెయ్యాలు అని సంబోధించడం దేనికి సంకేతం. కవిత వ్యవహారం చూస్తే తన కొమ్మను తాను నరుకున్నట్టు ఉంది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2 లో

## కవిత కొత్త పార్టీ పెడతారన్న ప్రచారం ఊహాజనితమే: గంగుల



2 లో

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కూతురు కవిత వ్యవహారం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ హైకమాండ్‌పై అసంతృప్తిగా ఉన్న ఆమె.. త్వరలోనే ఆ పార్టీ నుంచి బయటికి వచ్చి కొత్త దుకాణం పెడతారంటూ రాష్ట్ర రాజకీయాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పందించారు. ఆదివారం ఆయన కరీంనగర్‌లోని ఆరెపల్లిలో స్మశానవాటిక అభివృద్ధి, వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ.. కేసీఆర్ కూతురు కవిత కొత్త పార్టీ పెడతారన్న ప్రచారం ఊహాజనితమేనని క్లారిటీ ఇచ్చారు. కాకపోతే.. పార్టీ పెట్టుకునే హక్కు ఎవరికైనా ఉంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు

## ఆమెను వేశ్యలా చూశారన్న ఆరోపణలు అవాస్తవం: జయేష్ రంజన్



2 లో

## భారత్ వృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా ఏపీ..

### సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 4.2 ట్రిలియన్ డాలర్లతో భారత్.. ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తద్వారా జపాన్ ఆర్థిక వ్యవస్థను భారత్ దాటిందన్నారు. ఇక ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) నివేదికల ప్రకారం.. 2028 నాటికి జర్మనీ ఆర్థిక వ్యవస్థను భారత్ దాటుతుందని తెలిపారు.

దీంతో నాటికి భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. ఇలాంటి తరుణంలో అన్ని రాష్ట్రాలు వికసిత్ భారత 2047 లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశం ఆ వైపు పయనిస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ గ్రోత్ ఇంజన్‌లా స్వర్ణాంధ్ర 2047 సాధనకు కృషి చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



2 లో

## మిల్లా మాగీ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి



2 లో


- తెలంగాణలో మహిళలను పూజిస్తాం
- ఇలాంటి భయానక అనుభవాలు ఎవరూ ఎదుర్కోవద్దు
- బాధితురాలిని తప్పుగా చూపించడాన్ని ఖండిస్తున్నా
- ఆ చేదు అనుభవానికి చింతిస్తున్నట్టు పేర్కొన్న కేటీఆర్

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం తొలిసారి ఆతిథ్యం ఇస్తున్న మిస్ వరల్డ్–2025 అందాల పోటీల చుట్టూ తీవ్ర వివాదం ముసురుకుంది!. మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ.. మిస్ వరల్డ్ పోటీలపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమె వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఆమె చేసిన ఆరోపణలపై సంపూర్ణంగా విచారణ జరగాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. మిల్లా మాగీ ఒక బలమైన మహిళ, మా తెలంగాణలో మీరు ఇలాంటి అనుభవాన్ని ఎదుర్కొన్నందుకు మేము చింతిస్తున్నాము.

## పంపకాల్లో తేడాలు వచ్చాయేమో

### నాడు అన్నలు వదిలిన బాణాలు.. నేడు వారిపైనే గురి పెట్టారు: ఎంపీ లక్ష్మణ్

2 లో



**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** బీజేపీ నేత, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ కేసీఆర్, వైఎస్ కుటుంబాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం గా మారిన కవిత లేఖ వ్యవహారంపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ , వైఎస్ కుటుంబాలల్లో తలెత్తిన పలు అంశాలను లేవనెత్తారు. ఇందులో భాగంగా.. ఆస్తులు, పదవుల పంపకాల్లో తేడాలు వచ్చాయంటూ కీలక వ్యాఖ్యలు చేశారు

## ఒక్క దాడికి మీరు పాల్పడితే.. వందరెట్ల ప్రతిదాడి ఎదుర్కోవాల్సి ఉంటుంది..

### పాకిస్తాన్‌కు కిషన్ రెడ్డి హెచ్చరిక



2 లో

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** పాకిస్తాన్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. భారత్‌పై పాక్ మరోసారి దాడికి యత్నిస్తే.. వందరెట్ల ప్రతిదాడి తప్పదని తీవ్రంగా హెచ్చరించారు. ఇంట్లోకి చొరబడి కొడతాం.. పాక్ వంకరబుద్ధి తోక కత్తిరించి తీరుతామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచానికి భారత్ సత్తా ఏంటో చూపించారని తెలిపారు. తాము తాముగా ఎవరి జోలికి వెళ్లబోమని.. మా జోలికి వస్తే మాత్రం ఇక నుంచి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు.

## భారత్ సహనాన్ని తక్కువగా చూడొద్దు

- దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు
- పాకిస్థాన్ ఒక విఫల రాజ్యం
- అది ఉగ్రవాదానికి అడ్డాగా మారింది - బహ్రెయిన్ లో ఎంపీ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు
- భారత్ సహనాన్ని తక్కువగా అంచనా వేయొద్దు
- మా రాజకీయ అభిప్రాయాలు వేరైనా, దేశ సమగ్రత విషయంలో మేమంతా ఒక్కటే
- బీజేపీ ఎంపీ పాండా నేతృత్వంలోని అఖిలపక్ష బృందంలో ఒవైసీ



2 లో



2 లో

## ఉగ్రవాదం అంతంపై.. ఏకమైన దేశం

### ప్రతి భారతీయుడు రగిలిపోయాడన్న ప్రధాని

- ఆపరేషన్ సిందూర్ కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది
- మారుతున్న భారత్ కు ఇదే ప్రతిబింబం
- దేశీయ సాంకేతిక శక్తితో అతిగొప్ప విజయం
- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం భేష్
- సంగారెడ్డి మహిళలకు మోదీ ప్రశంసలు
- నక్సలిజం నిర్మూలనలో ఘన విజయం
- మన్ కీ బాత్ లో పలు అంశాలపై మాట్లాడిన ప్రధాని

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ కొత్త విశ్వాసం, ఉత్సాహాన్ని ఇచ్చింది. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య కాదు. ఇది మన దృఢ సంకల్పం, ధైర్యం, మారుతున్న భారతదేశం ఇమేజ్ కు నిదర్శనమని ప్రధాని అన్నారు. మన సైనికులు ఉగ్రవాద స్థావరా లను ధ్వంసం చేశారు. అది వారి అజేయమైన ధైర్యం, భారతదే శంలో తయారైన ఆయుధాలు. పరికరాలు, సాంకేతికత శక్తి దీనికి కారణం. దానికి స్వావలం బన భారతదేశం అనే దార్శనికత ఉంది. ఈ విజయంలో మన ఇంజనీర్లు, మన సాంకేతిక నిపుణులు, అందరి చెమటోడ్చా రని ప్రశంసించారు.





## "మాట పదిలం"

### ఎన్డీయే నాయకులకు ప్రధాని కీలక సలహా..

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** ఆదివారం ఢిల్లీలో ప్రధాని నేతృత్వంలో ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్డీయే నాయకులకు ప్రధాని నరేంద్రమోడీ కీలక సూచనల చేశారని తెలుస్తోంది. నాయకులు బహిరంగ ప్రకటనలు చేసే సమయంలో సంయమనం పాటించాలని కోరారని సంబంధిత వర్గాలు తెలిపాయి. పార్టీ నాయకులు చేసే అనవసరమైన ప్రకటనలపై ప్రధానమంత్రి ఆందోళన వ్యక్తం చేశారని, విచక్షణారహిత వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని వారిని కోరినట్లు తెలుస్తోంది. 2 లో



## రాష్ట్రానికి బీజేపీ ద్రోహం

- గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం
- తెలంగాణ నీటి హక్కులపై కుట్ర: ఏపీకి కేంద్రం ఆశీస్సులా?
- రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారు ?
- తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతుల్లేవ్.. ఏపీకి నిధుల వర్షం ఎందుకు ?
- సీడబ్ల్యూసీ కార్యాలయం వద్ద ధర్నాకు సిద్ధం

-హరీష్ రావు

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** రాష్ట్ర నీటి అవసరాలు కాపాడటంలో ఈ ప్రభుత్వం విఫలమైంది.. గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ 200 టీఎంసీల గోదావరి జలాలు ఏపీ తరలించుకుపోయే కుట్ర జరుగుతుంది. తెలంగాణకు ఇంత జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు. గోదావరి – బనకచర్లకు ఒక్క అనుమతి లేకుండానే ఏపీ ముందుకు వెళ్తుంది. కేంద్రం జుట్టు తన చేతిలో ఉందని చంద్రబాబు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన జలదోపిడీ.. కాంగ్రెస్ పాలనలో మళ్లీ మొదలైంది. నదీ పరివాహక ప్రాంతాల్లోని అన్ని రాష్ట్రాలు ఒప్పుకోవాలి. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులకు చంద్రబాబు మోకాలు అడ్డుపెట్టారు. తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని కేంద్రానికి లేఖలు రాశారు. తెలంగాణ ప్రాజెక్టులు నిలిపివేయాలని ఏపీకి 20కి పైగా లేఖలు రాసింది.

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్



## మిస్ వరల్డ్ పోటీలపై మిల్లా మాగీ సంచలన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉంది. ఇక్కడ మహిళలను పూజిస్తాము, గౌరవిస్తాము, వారి అభివృద్ధికి సమాన అవకాశాలను కల్పిస్తాము. రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మ వంటి గొప్ప నాయకులు మా తెలంగాణ మట్టిలో పుట్టినవారే.

దురదృష్టవశాత్తు, మీరు ఎదుర్కొన్న ఈ చేదు అనుభవం నిజమైన తెలంగాణను ప్రతిబింబించేది కాదు. మీరు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఏ ఒక్క మహిళ గానీ, ఆడపిల్ల గానీ ఇలాంటి భయానక అనుభవాలను ఎదుర్కోకూడదని ఒక అమ్మాయికి తండ్రిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బాధితురాలిని విమర్శించడం, ఆమెను తప్పుగా చూపించడాన్ని ఖండిస్తున్నాను. అలాగే మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై సంపూర్ణంగా విచారణ జరగాలని డిమాండ్ చేస్తున్నాను' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## కేసీఆర్ ఉంటేనే కేటీఆర్, కవిత - జగ్గారెడ్డి

మొదటి పేజీ తరువాయి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణలో ఏదో జరిగిపోతుందనే చర్చ జోరుగా సాగుతుంది. కొత్త పార్టీ అనే చర్చ అన్ని రాజకీయ పక్షాల్లో నడుస్తుంది. కవిత లేఖతో కాంగ్రెస్‌కు వచ్చే నష్టమేమీ లేదు. కాంగ్రెస్ ఆనాటి నుండి ఈనాటి వరకు బలంగా ఉంది.. భవిష్యత్‌లోనూ బలంగానే ఉంటుంది. రాష్ట్ర రాజకీయాల్లో బలహీన పార్టీ బీజేపీ. బీఆర్ఎస్ ఉధ్యమం పేరుతో బలమైన పార్టీగా అవతరించింది. రాష్ట్ర విభజన కోణంలోనే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. పరిపాలన దక్షతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. వస్తుంది. మతం, హిందుత్వ పేరుతో బీజేపీ అధికారంలోకి వచ్చింది. బలమైన పార్టీలుగా మొదటి స్థానంలో కాంగ్రెస్, రెండో స్థానంలో బీఆర్ఎస్, మూడో స్థానంలో బీజేపీ ఉంది. కమ్యూనిస్టు పార్టీలు ఉన్నప్పటికీ అధికారంలోకి వచ్చే పరిస్థితిలో లేవు.



?కేసీఆర్‌తోనే ఉనికి..

కవిత లేఖతో నష్టం జరుగుతుంది అనేది వారి కుటుంబ వ్యక్తిగత అంశం. కవిత లేఖతో కేసీఆర్ కుటుంబంలో గొడవలు ఉన్నాయని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు భావించే అవకాశం ఉంది. కవిత లేఖ వల్ల బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ వైపు చూసే అవకాశం ఉంది. కాంగ్రెస్‌లో బలమైన క్యాడర్ ఉండడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కంటే బీజేపీ వైపు చూసే అవకాశం ఉంది. కేసీఆర్ కుటుంబంలో ఉన్న వారు తామే గొప్ప అనే భావన మంచిది కాదు. కేసీఆర్‌తోనే బీఆర్ఎస్ ఉనికి ఉంటుంది. కేసీఆర్ ఉంటేనే కేటీఆర్, హరీష్ రావు, కవిత లీడర్లు.

బీజేపీకి ప్లస్ అవుతోంది..

తండ్రి కూతురుగా కవిత లీడర్‌గా ఎదిగారు. కేసీఆర్‌ను దేవుడు అంటూనే దెయ్యాలు అని సంబోధించడం దేనికి సంకేతం?. కేసీఆర్ దేవుడు అంటూనే కేసీఆర్‌ను రాజకీయ సమాధి చేసేలా కవిత వ్యవహారం ఉంది.కవిత వ్యవహారం చూస్తే తన కొమ్మను తాను నరుకున్నట్టుగా ఉంది. కవిత లీకుల వ్యవహారం బీజేపీని బలపర్చేలా ఉంది. కవిత డిప్రెషన్‌లో ఉండి లేఖ విడుదల చేసినట్లుగా ఉంది. బీఆర్ఎస్ ఉనికిని దెబ్బతీస్తూ బీజేపీని పెంచి పోషించేలా బీఆర్ఎస్ వ్యవహారం ఉంది. లేఖలు, లీకులు మీడియాలో వార్తలకు పనిచేస్తాయి కానీ.. మీ మనుగడ దెబ్బతీస్తుందనే విషయం మర్చిపోతే ఎలా?. బీజేపీకి లేని బలాన్ని బీఆర్ఎస్ ఇస్తుంది. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అలర్ట్ కావాలి అని హెచ్చరించారు.

కవితకు అవగాహన లేదు..

బీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ వైపు తిప్పుకునే వ్యూహం మేము అమలు చేయాలి. దీనిపై పీసీసీ, సీఎంతో మాట్లాడుతాను. నాయకత్వం లేని బీజేపీకి బీఆర్ఎస్ ఎందుకు అవకాశం ఇస్తుందో అర్థం కావడం లేదు. కేసీఆర్ లోతైన ఆలోచన చేస్తాడు. పిల్లలు దారి తప్పారని కేసీఆర్ భావిస్తున్నట్లు ఉంది. తండ్రి గురించి కవితకు పూర్తి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. కుటుంబానికి వారసుడు కొడుకే అవుతాడు. కొడుకు లేని పక్షంలో కూతురు వారసురాలు అవుతుంది. కవిత ఏదో రాష్ట్ర రాజకీయాలను తిప్పేస్తుందని కాదు.. కానీ చర్చల వల్ల నష్టం జరుగుతుంది. కేసీఆర్ కూతురు కాబట్టే మీడియాలో కవితకు ప్రాధాన్యత. కవిత లేఖలు.. మా శత్రువు బీజేపీకి ఉపయోగపడుతాయనే మా బాధ' అంటూ కామెంట్స్ చేశారు.

## యుద్ధకాంక్ష భారత్‌కు లేదు

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్తాన్ మద్దతును ఎండగట్టేందుకు శశిథరూర్ నేతృత్వంలోని దౌత్య బృందం యూఎస్ వెళ్లింది. న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్‌లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'పై ప్రశంలు కురిపించారు. తాను ప్రభుత్వం కోసం పనిచేయడం లేదని, ప్రతిపక్షంలో ఉన్నానని గుర్తుచేసిన ఆయన.. పాకిస్తాన్‌ను బలంగా, అదే సమయంలో తెలివిగా దెబ్బ కొట్టాల్సిన అవసరం వచ్చిందని, భారత్ అదే చేసిందని తేల్చిచెప్పారు. మే 7వ తేదీన భారత దళాలు చాలా కచ్చితత్వంతో దాడులు చేసి 9 టెర్రరిస్ట్ స్థావరాలను ధ్వంసం చేశాయని చెప్పారు. పాకిస్తాన్‌తో వ్యవహారాల్లో కొత్త గీత గీయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు. పాకిస్తాన్‌కు సంబంధించిన వ్యవహారాల్లో అంతర్జాతీయ ఫిర్యాదులు, వివరణలు, అన్నీ ప్రయత్నించామని థరూర్ చెప్పారు. కానీ పాక్ మాత్రం మొండిగా వీటన్నింటినీ తిరస్కరించిందని, ఉగ్రవాదులకు సహకారం అందించడాన్ని మానుకోలేదన్నారు.

'ఆపరేషన్ సిందూర్' చాలా కచ్చితమైన మిషన్ అని, తమకు పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనే ఆకాంక్ష లేదని థరూర్ స్పష్టంచేశారు. 'ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచుకొని దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. యుద్ధం చేయాలనే ఆలోచన మాకు లేదు' అని ఆయన తెలియజేశారు. భారత భూభాగాలను ఆక్రమించుకోవడానికి పాక్ ప్రయత్నిస్తోందని, దాని కోసం ఉగ్రవాదాన్ని ఉపయోగించుకుంటోందని ఆయన ఆరోపించారు.

## కవిత కొత్త పార్టీ పెడతారన్న ప్రచారం ఊహాజనితమే: గంగుల

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కూతురు కవిత వ్యవహారం తెలంగాణ పాలిటిక్స్?లో హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ హైకమాండ్‌పై అసంతృప్తిగా ఉన్న ఆమె.. త్వరలోనే ఆ పార్టీ నుంచి బయటికి వచ్చి కొత్త దుకాణం పెడతారంటూ రాష్ట్ర రాజకీయాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పందించారు. ఆదివారం ఆయన కరీంనగర్‌లోని ఆరెపల్లిలో స్మశానవాటిక అభివృద్ధి, వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ.. కేసీఆర్ కూతురు కవిత కొత్త పార్టీ పెడతారన్న ప్రచారం ఊహాజనితమేనని క్లారిటీ ఇచ్చారు. కాకపోతే.. పార్టీ పెట్టుకునే హక్కు ఎవరికైనా ఉంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మా పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువని.. ఎవరైనా తమ అభిప్రాయాలు చెప్పవచ్చని ఇప్పటికే కేటీఆర్ చెప్పారని గుర్తు చేశారు. కాకపోతే అవి బహిరంగంగా చెప్పకూడదన్నదే కేటీఆర్ అభిప్రాయమని.. దాంతో మేము ఏకీభవిస్తున్నాని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జూన్ 2న ఈసారి మా పార్టీ తరఫున అమెరికాలోని డల్లాస్‌లో నిర్వహించబోతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది హాజరు అవుతారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా నుంచి నేను, కౌశిక్ రెడ్డి, రసమయి బాలకిషన్ వెళ్తున్నామని చెప్పారు. ఈనెల 26న న్యూయార్క్ వెళ్లి జూన్ 2న డల్లాస్‌లో జరిగే ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటామన్నారు. అయితే.. కవిత కొత్త పార్టీ పెడతారన్న ప్రచారం ఊహాజనితమే అంటూనే.. కొత్త పార్టీ పెట్టుకునే హక్కు ఎవరికైనా ఉంటుందంటూ గంగుల చేసిన కామెంట్స్ గులాబీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ఉగ్రవాదం అంతంపై.. ఏకమైన దేశం

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజలపై ఎంతటి ప్రభావాన్ని చూపిందంటే. అనేక కుటుంబాలు దానిని తమ జీవితాల్లో భాగంగా చేసుకున్నాయి. బీహార్ లోని కతిహార్, ఉత్తరప్రదేశ్లోని కుషినగర్, అనేక ఇతర నగరాల్లో ఆ సమయంలో జన్మించిన తమ బిడ్డలకు సిందూరి అని పేరు పెట్టారని ప్రధాని గుర్తు చేశారు. అనేక నగరాలు, గ్రామాలు, పట్టణాలో తిరంగ యాత్రలు నిర్వహించారు. పౌర రక్షణ వలంటీర్లుగా మారేందుకు అనేక నగరాల నుంచి యువత ముందుకు వచ్చారని పేర్కొన్నారు.

నక్సలిజం నిర్మూలనలో ఘన విజయం

మరోవైపు మావోయిస్టుల హింసాత్మక చర్యలు క్రమంగా తగ్గుతున్నాయని ప్రధాని తెలిపారు. దంతెవాడు. ఆపరేషన్లో జవాన్లు చూపిన సాహసాన్ని కొనియా డారు. నక్సలిజానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగు తోందన్నారు. నక్సలిజం నిర్మూలనలో గర్వించే విజయం సాధించామన్నారు.

తెలంగాణ మహిళలకు ప్రశంసలు

తెలంగాణలోని సంగారెడ్డి మహిళల గురించి ప్రధాని మోదీ మన్ కీ బాత్ లో ప్రస్తావించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రశంసించారు.

## రాష్ట్రానికి బీజేపీ ద్రోహం

మొదటి పేజీ తరువాయి

పాలమూరు, భక్తరామదాసు, డిండిపై చంద్రబాబు లేఖలు రాశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వట్లేదని సీఎం అసెంబ్లీలోనే చెప్పారు. నీతి ఆయోగ్ సమావేశం బహిష్కరిస్తామని రేవంత్ రెడ్డి గతంలో చెప్పారు. నిన్న అందరి కంటే ముందే వెళ్లి సమావేశంలో కూర్చున్నారు. ఏ అనుమతులు లేని గోదావరి – బనకచర్లను ఎందుకు అడ్డుకోవట్లేదు. నీతి ఆయోగ్ సమావేశంలో రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు. అక్రమంగా నీళ్లు తీసుకెళ్తుంటే ఆపే ప్రయత్నం చేయడం లేదు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు బాధ్యత లేదా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

బీజేపీ తెలంగాణకు ద్రోహం చేస్తుంది. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతు ఇవ్వరు. ఏపీ ప్రాజెక్టులకు అనుమతులు లేకున్నా నిధుల కనవవర్షం కురిపిస్తున్నారు. ఇదెక్కడి నీతి..? కిషన్ రెడ్డి చొరవచూపాలి. ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి. అక్రమ ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే ఢిల్లీలోని సీడబ్ల్యూసీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తాం. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ నీతిని ఎండగడుతాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

మరో విషయంలో తెలంగాణకు బీజేపీ ద్రోహం చేస్తుంది. పోలవరం ద్వారా 80 టీఎంసీల నీటిని కృష్ణా పరివాహక ప్రాంతానికి మళ్లించినట్లు అయితే ఆ 80 టీఎంసీలు ఎగువన ఉన్న రాష్ట్రాలకు చెందుతాయని బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చింది. ఇందులో సుప్రీం కూడా తల దూర్చదు. తెలంగాణకు 45 టీఎంసీలు, కర్ణాటకుకు 25, మహారాష్ట్రకు 14 టీఎంసీలు అని చెప్పింది. సీడబ్ల్యూసీకి కర్ణాటక దరఖాస్తు చేసింది.. అప్పర్ భద్ర ప్రాజెక్టుకు 25 టీఎంసీలు కేటాయించింది. మహారాష్ట్రకు చెందిన 14 టీఎంసీలు ఇచ్చింది. అదే పద్ధతుల్లో 45 టీఎంసీలు మాకు దక్కాలని, పాలమూరు ఎత్తిపోతలకు కేటాయించండి అంటే డీపీఆర్ వాసప్ పంపుతారు. ఇది బీజేపీకి తెలంగాణ పట్ల ఉన్న వివక్షకు నిదర్శనం. ఇంత దుర్మార్గంగా ఎట్ల వ్యవహరిస్తారు. అదే బచావత్ ఇంకో మాట చెప్పింది. 90 టీఎంసీల కంటే ఎక్కువ తీసుకుపోయినా.. ఇదే నిష్పత్తిలో ఎగువన ఉన్న రాష్ట్రాలకు కృష్ణా నదిలో నీటి వాటాలు కేటాయించాలని చెప్పింది. ఈ లెక్కన తెలంగాణకు 112 టీఎంసీలు రావాలి. అంటే మొత్తం 157 టీఎంసీలు తెలంగాణకు కలిపి ఇవ్వాలి. దీంతో కల్వకుర్తి, డిండికి నికర జలాలు కేటాయించుకోవచ్చు అని హరీశ్‌రావు తెలిపారు.

## పంపకాల్లో తేడాలు వచ్చాయేమో - బీజేపీ ఎంపీ లక్ష్మణ్

మొదటి పేజీ తరువాయి

ఒకప్పుడు రాజకీయాల్లోకి అన్నలు వదిలిన బాణాలు.. ఆస్తులు, పదవుల పంపకాల్లో తేడాలు రావడంతో.. ఇప్పుడు అన్నలపైనే గురిపెట్టారని లక్ష్మణ్ ఎద్దేశ చేశారు.

రాష్ట్రంలో ఎమ్మెల్సీ కవిత కుట్రలు పని చేయవని, కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందని ప్రశ్నించారు. తెలంగాణ బీఆర్ఎస్‌లో కేటీఆర్ నాయకత్వాన్ని కవిత వ్యతిరేకిస్తున్నారా అని ప్రశ్నించారు. పదేళ్లుగా సామాజిక న్యాయం గురించి కవిత మాట్లాడలేదు. కానీ తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందనే భయంతో కవితతో కాంగ్రెస్ పార్టీ ఇటువంటి పావులు కదుపుతోందని లక్ష్మణ్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో షర్మిలను కూడా కాంగ్రెస్ ఇలానే వాడుకుందని, అస్తిత్వం కోసమే కవిత పోరాటం చేస్తుందని, లిక్కర్ కేసుల్లో ఉన్న వారిని ప్రజలు స్వాగతించరని గత ఎన్నికల్లో కవితకు సానుభూతి కూడా రాలేదని ఎద్దేవా చేశారు.

## ఒక్క దాడికి మీరు పాల్పడితే.. వందరెట్ల ప్రతిదాడి ఎదుర్కోవాల్సి ఉంటుంది..

### పాకిస్తాన్‌కు కిషన్ రెడ్డి హెచ్చరిక

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** పాకిస్తాన్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. భారత్‌పై పాక్ మరోసారి దాడికి యత్నిస్తే.. వందరెట్ల ప్రతిదాడి తప్పదని తీవ్రంగా హెచ్చరించారు. ఇంట్లోకి చొరబడి కొడతాం.. పాక్ వంకరబుద్ధి తోక కత్తిరించి తీరుతామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తో ప్రపంచానికి భారత్ సత్తా ఏంటో చూపించారని తెలిపారు. తాము తాముగా ఎవరి జోలికి వెళ్లబోమని.. మా జోలికి వస్తే మాత్రం ఇక నుంచి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. కాగా, గతంలో మోడీ కూడా పాక్‌కు ఇదే తరహాలో వార్నింగ్ ఇచ్చారు. సిందూరం గన్ పౌడర్‌గా మారితే పర్యవసానం ఎలా ఉంటుందో ప్రపంచంతో సహా శత్రువులకు అర్థమయిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. తన రక్తనాళాల్లో ప్రవహిస్తున్నది రుధిరం కాదు.. సిందూరమని' భావోద్వేగంగా తెలిపారు. పాకిస్తాన్‌ను మోకాళ్లపై నిలబెట్టారంటూ భద్రతా దళాలపై ప్రశంసలు కురిపించారు. ఇకపై పాక్ పాల్పడే ప్రతి ఉగ్రదాడికి ఆ దేశానికి భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. పహల్గాం ముష్కరదాడికి ప్రతిగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా 22 నిమిషాల్లో తొమ్మిది భారీ ఉగ్రస్థావరాలను నేలమట్టం చేశామని వెల్లడించారు. ఆ చర్య ద్వారా మన మహిళల సిందూరాన్ని చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేసినట్లు చెప్పారు.

## భారత్ వృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా ఏపీ.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 4.2 ట్రిలియన్ డాలర్లతో భారత్.. ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తద్వారా జపాన్ ఆర్థిక వ్యవస్థను భారత్ దాటిందన్నారు. ఇక ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) నివేదికల ప్రకారం.. 2028 నాటికి జర్మనీ ఆర్థిక వ్యవస్థను భారత్ దాటుతుందని తెలిపారు.

దీంతో నాటికి భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. ఇలాంటి తరుణంలో అన్ని రాష్ట్రాలు వికసిత్ భారత 2047 లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశం ఆ వైపు పయనిస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ గ్రోత్ ఇంజన్‌లా స్వర్ణాంధ్ర 2047 సాధనకు కృషి చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు

మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం శనివారం న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ 2047 పై సీఎం చంద్రబాబు నాయుడు బ్లూ ప్రింట్‌ను ప్రదర్శించారు. ఈ బ్లూ ప్రింట్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.

## 'మాట పదిలం".. ఎన్డీయే నాయకులకు ప్రధాని కీలక సలహా..




**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే మూడోసారి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. ఈ సందర్భంగా ఆదివారం ఢిల్లీలో ప్రధాని నేతృత్వంలో ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ చీఫ్ జేడీ నడ్డా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్డీయే నాయకులకు ప్రధాని నరేంద్రమోడీ కీలక సూచనల చేశారని తెలుస్తోంది. నాయకులు బహిరంగ ప్రకటనలు చేసే సమయంలో సంయమనం పాటించాలని కోరారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

పార్టీ నాయకులు చేసే అనవసరమైన ప్రకటనలపై ప్రధానమంత్రి ఆందోళన వ్యక్తం చేశారని, విచక్షణారహిత వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని వారిని కోరినట్లు తెలుస్తోంది. "ఎక్కడైనా ఏదైనా మాట్లాడటం మానుకోవాలి" అని, క్షమశిక్షణతో కూడిన సంభాషణ అవసరమని ప్రధాని మోడీ చెప్పారు. మధ్యప్రదేశ్, హర్యానాకు చెందిన బీజేపీ నేతలు ఇటీవల పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ప్రధాని మోడీ నుంచి ఈ సలహా వచ్చింది. "ఆపరేషన్ సిందూర్" అంశంపై, ఏ మూడవ పక్షం ప్రమేయం లేదని ప్రధాని స్పష్టం చేశారు. పాకిస్తాన్ అభ్యర్థన మేరకు కాల్పుల విరమణ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్డీయే సీఎంలు, డిప్యూటీ సీఎంలకు ఆయన తెలిపారు.

ఆపరేషన్ సిందూర్ సమయంలో మీడియా సమావేశాలకు ప్రాతినిధ్యం వహించిన కల్నర్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ బీజేపీ నేత, ఎమ్మెల్యే విజయ్ షా చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. విజయ్ షా మాట్లాడుతూ..ఆపరేషన్ సిందూర్లో ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకునేందుకు వారి సమాజం నుంచే ఒక సోదరిని పంపామని చెప్పడం వివాదంగా మారింది. ఇదే విధంగా, మధ్యప్రదేశ్ డిప్యూటీ సీఎం జగదీష్ దేవ్డా మాట్లాడుతూ.. ప్రధాని మోడీ పాదాలకు సాయుధ దళాలు నమస్కరించాలని చెప్పడం కూడా వివాదంగా మారింది.

## భారత్ సహనాన్ని తక్కువగా చూడొద్దు

**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్థాన్పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ను ఒక విఫల రాజ్యం'గా అభివర్ణిస్తూ, ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని భారత అఖిల పక్ష బృందం బహ్రెయిన్ లో పర్యటించింది. ఈ సందర్భంగా అక్కడి ప్రముఖులతో జరిగిన సమావేశంలో ఒవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఉగ్రవాదంతో ఎన్నో ప్రాణాలు కోల్పోయాం..

కొన్నేళ్లుగా భారత్ ఎదుర్కొంటున్న ఉగ్రవాద ముప్పు గురించి ప్రపంచానికి తెలియజేయడానికే మా ప్రభుత్వం మమ్మల్ని ఇక్కడికి పంపింది. దురదృష్టవశాత్తు ఈ ఉగ్రవాదంతో మేం ఎంతోమంది అమాయకుల ప్రాణాలను కోల్పోయాం. ఈ సమస్యకు పాకిస్థాన్ మూల కారణం. ఆ దేశం ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడం ఆపేంతవరకు ఈ సమస్య పరిష్కారం కాదు అని ఒవైసీ స్పష్టం చేశారు.

కవ్వింపు చర్యలను చూస్తూ ఊరుకోబోము..


ప్రతి భారతీయుడి ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని ఒవైసీ తెలిపారు. "పాకిస్థాన్ మరోసారి ఇలాంటి దుస్సాహసానికి పాల్పడితే వారు ఊహించని దానికంటే తీవ్రమైన ప్రతిస్పందన ఉంటుంది' అని హెచ్చరించారు. తీవ్రమైన కవ్వింపు చర్యలు ఎదురైనా భారత్ ఎప్పుడూ సంయమనం పాటిస్తూ వస్తోందని గుర్తుచేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ ఉగ్రవాదం సృష్టిస్తున్న మానవ విషాదాన్ని ఆయన వివరించారు. "ఆరు రోజుల క్రితం పెళ్లయిన మహిళ ఏడో రోజే వితంతువుగా మారింది. రెండు నెలల క్రితం వివాహమైన మరో మహిళ ఈ దాడిలో తన భర్తను కోల్పోయింది' అని ఆవేదన వ్యక్తం చేశారు. "మా రాజకీయ అభిప్రాయాలు వేరైనా, దేశ సమగ్రత విషయంలో మేమంతా ఒక్కటే. ఈ విషయాన్ని మా పొరుగు దేశం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి" అని ఒవైసీ అన్నారు.

పాండా నేతృత్వంలో ఎంపీల పర్యటన..

బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందంలో ఒవైసీతో పాటు గులాం నబీ ఆజాద్, బీజేపీ ఎంపీలు నిషికాంత్ దూబే, ఫాంగ్నాన్ కొన్యాక్, ఎన్ జేపీ ఎంపీ రేఖా శర్మ, ఎంపీ సత్నామ్ సింగ్ సంధు, రాయబారి హర్ష్ ప్రింగ్లా తదితరులు ఉన్నారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ స్పందన, సీమాంతర ఉగ్రవాదంపై దేశం సాగిస్తున్న పోరాటం గురించి అంతర్జాతీయ భాగస్వాములకు వివరించడమే ఈ బృందం పర్యటన ముఖ్య ఉద్దేశం. ఈ బృందం సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా దేశాల్లో పర్యటించనుంది.

## ఆమెను వేశ్యలా చూశారన్న ఆరోపణలు అవాస్తవం : జయష్ రంజన్

**మిస్ ఇంగ్లాండ్ ఆరోపణలు నిరాధారమైనవే: జయష్ రంజన్**
**తెలంగాణ ఆతిథ్యంపై తప్పుడు ప్రచారం!**
**సీనియర్ అధికారులతో విచారణ ప్రారంభం**
**పార్టీలో ఎవ్వరూ తప్పుగా ప్రవర్తించలేదు -జయష్ రంజన్**



**న్యూస్ డెస్క్, 25 మే (కెరటం న్యూస్):** ఇంగ్లాండ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఆమెను వేశ్యలా చూశారన్న ఆరోపణలు అవాస్తవమని ఆయన కొట్టిపారేశారు. ఆమె వ్యాఖ్యలు నిరాధారమన్నారు. తెలంగాణ ఆతిథ్యం నచ్చిందని ఆమె చెప్పారు. తల్లి ఆరోగ్యం బాగోలేదని పోటీ నుంచి తప్పుకున్నారు. ఆమె పట్ల ఎవరు తప్పుగా ప్రవర్తించలేదు" అని జయేష్ రంజన్ చెప్పారు.

నేను మిస్ వరల్డ్ నిర్వాహకులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నాను. ఆమె కేవలం చౌమహల్లా ప్యాలస్ డిన్నర్‌లో మాత్రమే పాల్గొంది. ప్రతి టేబుల్‌లో పురుషులు, మహిళలు అందరూ ఉన్నారు. ఆమె తోటి పోటీదారులను కూడా విచారించాం. అలాంటిది జరగలేదని చెప్పారు" అని జయేష్ రంజన్ పేర్కొన్నారు.

మిస్ వరల్డ్ వివాదం.. విచారణకు ఆదేశించిన ప్రభుత్వం..

మరోవైపు, మిస్ వరల్డ్ వివాదంపై తెలంగాణ సర్కార్ విచారణకు ఆదేశించింది. మిస్ వరల్డ్ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై సీనియర్ ఐపీఎస్ అధికారి శిఖా గోయల్, ఐపీఎస్ రమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీ ఆధ్వర్యంలో విచారణ చేపట్టింది. మిస్ ఇంగ్లాండ్ ఆరోపణల్లో నిజమెంత? మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొంటున్నారా? అన్న దానిపై ఆరా తీస్తున్నారు. ఈ వివాదంపై పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు.

# దేశం జోలికొస్తే నారీమణుల సత్తా చూపిస్తాం

**● ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం ● ఉగ్రవాదులకు చుక్కలు చూపించిన భారత ఆర్మీ ● శాల్యూట్ కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్ ● ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల మహిళల హర్షం ● సిందూర్ యాత్ర తరలివచ్చిన జిల్లా ఆడపడుచులు**




**ఖమ్మం బ్యూరో, 25 మే (కెరటం న్యూస్):** భారతదేశంలో 26మంది మహిళల సిందూరాన్ని తుడిచి పైశాచిక ఆనందాన్ని పొందిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ పేరుతో ఇదే దేశ నారీమణులు, ఆర్మీ అధికారులు కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్‌ల రూపంలో చుక్కలు చూపించారని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా ఖమ్మం నగరంలో మహిళల ఆధ్వర్యంలో సిందూర్ యాత్రను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న మహిళలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ పహల్గాంలో పురుషులను తమ భార్యల ముందే అతి కిరాతంగా హతమార్చి వారి సిందూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు భారత ప్రధాని నరేంద్ర మోడీ తగిన గుణపాఠం చెప్పారని, నారీమణుల నేతృత్వంలో ఆపరేషన్ సిందూర్‌ను ఏర్పాటు చేసి ఉగ్రమూకలకు, పాకిస్తాన్‌కు తగిన శాస్తి చేశారని అన్నారు. ఇకపై దేశం జోలికొస్తే చావు తప్పదు అనేలా ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు నాయకత్వం వహించిన కల్నల్ సోఫియా, కమాండ్ వ్యోమికా సింగ్‌లతో పాటు ఆపరేషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ హిందువులా, ముస్లింలా అని నిర్ధారించుకొని మరీ 26మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు ఆర్మీ అధికారులు తగిన శాస్తి చేశారని ఎద్దేవా చేశారు. ఇకపై దేశం జోలికి, మహిళల సిందూరం జోలికి రావాలంటేనే చుట్టు పక్కదేశాలు గజగజ వణికిపోయే పరిస్థితి ఆపరేషన్ సిందూర్‌తో సాధ్యమైందని ధీమా వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం అహర్నిషలూ ప్రాణాలను ఫలంగా పెట్టి ప్రజలను కాపాడుతున్న జవాన్లకు దేశ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని, జాతీయవాదాన్ని బలంగా వినిపించడమే ఆర్మీకి మనమిచ్చే మద్దతు అన్నారు. దేశ ఆర్మీకి మహిళాలోకంతో పాటు, ప్రతి ఒక్కరూ మద్ధతు తెలపాలని ఈ సందర్భంగా కోరారు. 26వ తేదీన వైరా పట్టణంలో తిరంగ యాత్ర జరుగుతుందని, జాతీయవాదులు అధిక సంఖ్యలో హాజరై జవాన్లకు మద్ధతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ సన్నే ఉదయ్ ప్రతాప్, బండారు నరేష్, నకరికంటి వీరభద్రం, విజయ రెడ్డి, దొడ్డ అరుణ, పమ్మి అనిత, నీరుకొండ ఉశా రాణి, శ్రీరామనేని మణి, మంద సరస్వతి, రజినీ రెడ్డి, సురేఖ, కనగంటి నాగమణి, దార్ల మల్లేశ్వరి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నేనున్నా... అధైర్య పడకండి

**మూగజీవాలు కోల్పోయిన రైతులకు అండగా మంత్రి పొంగులేటి**




**ఖమ్మం రూరల్, 25 మే (కెరటం న్యూస్):** నేనున్నానని..అధైర్య పడకండని.. 75 మూగజీవాలు కోల్పోయిన రైతులతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.. ఆదివారం మధ్యాహ్నం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరె కోడు గ్రామంలో కొందరి రైతులకు చెందిన సుమారు 75మేకలు మృత్యువాత పడ్డాయి.. మేతకు వెళ్లిన మేకలు మృత్యువాత పడడంతో రైతుల ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి.. దీంతో స్థానిక గిరిజన రైతులు కన్నీరు మున్నీరయ్యారు.. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ తదితరులు రైతులను ఓదార్చి మూగజీవాల ఘటనను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామ హాయం రఘురాం రెడ్డి తక్షణమే రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామని ఫోన్ ద్వారా రైతులకు హామీ ఇచ్చారు.

# ఖమ్మంలో ఒయాసిస్ జననీ యాత్ర ప్రారంభం



**ఖమ్మం టౌన్, 25 మే (కెరటం న్యూస్):** ఆదివారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు తెలియజేసినారు భారతదేశంలో విశ్వసనీయ ఫర్టిలిటి కేర్ చెయిన్ గా పేరు పొందిన ఒయాసిస్ ఫెర్టిలిటీ మే నెలను మదర్స్ మంత్ గా వేడుక చేసుకుంటోంది. అందులో భాగంగా మదర్స్ డేని పురస్కరించు కొని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా 30 రోజుల పాటు 30 పట్టణాల్లో 'ఒయాసిస్ జనని యాత్ర' పేరిట ఉచిత మొబైల్ ఫర్టిలిటి క్యాంప్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం లో ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క సైంటిఫిక్ హెడ్ మరియు క్లినికల్ ఎంబ్రియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చైతన్య. ఎం మరియు ఒయాసిస్ ఫెర్టిలిటీ యొక్క రీజినల్ మెడికల్ హెడ్ మరియు ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ జలగం కావ్యరావు మరియు ఇతర ప్రముఖులు ప్రారంభించారు. డాక్టర్ జలగం కావ్య రావు మాట్లాడుతూ, సంతానలేమి అనేది ఇకపై ఒక వైద్యపరమైన అంశం మాత్రమే కాదు.వపెరిగిపోతున్న జీవనశైలి సంబంధిత ఆందోళన కూడా, పీ.సీ.ఓ.డీ, తల్లిదండ్రులు కావడంలో జాప్యం, ఒత్తిళ్లు వంటి వాటితో ముడిపడి ఉన్న కేసులు పెరిగిపోతున్నసందర్భంలో సత్వరడయాగ్నసిస్ ఎంతో ముఖ్యం. ఒయాసిస్ జనని యాత్ర ద్వారా మేం నిపుణుల సంరక్షణను, అధునాతన సంతాన సాఫల్య పరిష్కారాలను ప్రతీ గుమ్మం వద్దకు తీసుకెళ్లగలుగుతున్నాం, మరీ ముఖ్యంగా ఈ తరహా సదుపాయాలు అంతగా అందుబాటులో లేని ప్రాంతాల్లో తద్వారా సకాలం లో వారికి అండగా నిలుస్తూ, తల్లిదండ్రులం కావాలనే కోరిక ఫలించేలా చేస్తున్నాం. అవగాహనను అందుబాటుతో మిళితం చేయడం ద్వారా,ఆయా వ్యక్తులు తమ పునరుత్పత్తి ఆరోగ్యంపై అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోగలిగేలా సాధికారికతను అందిస్తున్నాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.వి.పి బొడ్డు రాజేష్,ఒయాసిస్ ఫెర్టిలిటీ బృందం పాల్గొన్నారు.

# మంత్రుల అండతోనే తిరంగ్ యాత్రపై దాడి

- ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్న పోలీసు యంత్రాంగం
- దాడి చేసిన వారినొదిలేసి.. పోస్టులు పెట్టినవారిపై కేసులా?
- మా పార్టీ పుట్టిందే ముస్లిం కోసం అంటూ.. జిల్లా మంత్రి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సమాదానం చెప్పాలి
- విలేకర్ల సమావేశంలో బిజెపి పరిశీలన కమిటీ డిమాండ్
- ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని సూచన



**ఖమ్మం బ్యూరో, 25 మే (కెరటం న్యూస్):** దేశ రక్షణ కోసం ప్రాణాలను ఫణంగా పెడుతూ ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన ఆర్మీ జవన్లాకు మద్ధతుగా దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతుంటే ఎక్కడా లేని విధంగా ఖమ్మంలో జాతీయవాదాన్ని నిర్మూలించే దిశగా, జాతీయవాదులపై దాడి చేయడం శోచనీయమని, ఇది కేవలం మంత్రుల అండతో జరిగిన దుశ్చర్య అని భారతీయ జనతా పార్టీ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పుట్టిందే ముస్లింల కోసం అంటూ జిల్లాకు చెందిన మంత్రి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మహేష్‌గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ఆ మాట వాస్తవమేనని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన తిరంగ యాత్ర సందర్భంగా ఓ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జాతీయవాదులపై చేసిన దాడి విషయాన్ని పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ కమిటీ శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా దాడిలో గాయపడిన బిజెపి ఖమ్మం జిల్లా లీగల్ అడ్వయిజర్ వెంకట్ గుప్తాను వారు పరామర్శించారు. అనంతరం నగరంలోని హెూటల్ మనార్వ గ్రాండ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ అంజరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాషా, లీగల్‌సెల్ అడ్వయిజర్ రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు మాట్లాడారు. ఖమ్మం గడ్డపై త్రివర్ణ పతాకం ఎగరడం ఇదే తొలిసారి కాదని, దేశం కోసం వీరోచిత పోరాటం చేస్తున్న ఆర్మీ జవాన్లకు మద్ధతుగా జరిగిన తిరంగ యాత్రపై దాడి చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతున్నాయని, క్లిష్టమైన ప్రాంతాల్లోనూ ర్యాలీలను అడ్డుకున్న సంఘటన జరగలేదని, కానీ ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన దాడి దేశ భద్రతకు పెను ప్రమాదమన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక మంత్రి గతంలో ముస్లింల కోసమే తమ పార్టీ పుట్టిందంటూ చేసిన వ్యాఖ్యలే జాతీయవాదులపై జరిగిన దాడికి ఆజ్యం పోసిందని విమర్శించారు. ప్రధాన శాఖలకు ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లాలో జాతీయవాదంపై జరిగిన దాడిని ఎందుకు ఖండిరచలేకపోయారని ప్రశ్నించారు. మతవిద్వేశాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేసే మీలాంటి వారి అండ చూసుకొనే జాతీయవాదాన్ని వ్యతిరేకించడంతో పాటు, జాతీయవాదులపై దాడులకు దిగే దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తిరంగ యాత్రపై దాడి జరిగితే కనీసం ఖండిరచడానికి కూడా మీకు మనసు రాలేదా? అని స్థానిక మంత్రులను ఉద్దేశించి ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ వల్ల ఫలితం ఏంటి? అని కొందరు చేస్తున్న వ్యాఖ్యలపై మాట్లాడుతూ "పాకిస్తాన్ ప్రధాని మావల్ల కాదు.. తప్పైందిరో మొర్రో" అని ఒప్పుకుంటున్నప్పటికీ.. అలాంటి వ్యాఖ్యలు చేసే వారికి సోయిలేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. అమెరికా, చైనాలాంటి పెద్ద దేశాలు సైతం యుద్ధానికి దిగాల్సిన పరిస్థితి వస్తే భారత్ వద్ద ఉన్న ఆయుధాలను చూసి నోరెళ్లబెడుతున్నాయని స్పష్టం చేశారు. తిరంగ యాత్ర భారతీయ జనతా పార్టీ ర్యాలీ కాదని, దేశ భద్రత కోసం అహర్నిషలూ పోరాడుతున్న జవాన్లకు మద్ధతుగా జాతీయవాదులు, మేదావులు కలిసి చేస్తున్న మహెూన్నతమైన కార్యక్రమమని వివరించారు. అలాంటి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసు శాఖ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే నెపంతో బిజెపి శ్రేణులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 25న జిల్లాలో మహిళల నేతృత్వంలో సిందూర్ యాత్ర జరగబోతుందని, ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా అధికారులతో పాటు, సిందూరాన్ని కోల్పోయిన మహిళలకు మద్ధతుగా ఈ కార్యక్రమం జరగబోతుందని, ఆ కార్యక్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా, దేశంలో శాంతి నెలకొనేలా ముందుకు సాగాలని సూచించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశానుసారం దాడి ఘటనపై విచారణ కమిటీ ఏర్పాటు చేశామని, పూర్తిస్థాయి నివేదికను అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే 25న జరగబోయే సిందూర యాత్రకు మహిళామణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బాల సాహితీ వేత్తలకు విశిష్ట సత్కారం



**ఖమ్మం కల్చరల్, 25 మే (కెరటం న్యూస్):** తెలంగాణ సరస్వత పరిషత్తు 82వ స్థాపన దినోత్సవ సందర్భంగా శాంతా వసంత ట్రస్ట్ వారి సౌజన్యంతో ఖమ్మం జిల్లాకు చెందిన బాల సాహితీ వేత్త లు,ఉపాధ్యాయులు సాహిత్య విశిష్ట సత్కారాన్ని తెలంగాణ సారస్వత పరిషత్తు హైద్రాబాద్ ప్రాంగణంలో పొందారు.గత ఇరవై ఏళ్లుగా పిల్లల్లో కథా కవితా రచనలు చేయిస్తూ,,, స్వయంగా సాహితీ సృజన చేస్తూ పుస్తకాలు ప్రచురిస్తున్న వారి కృషిని గుర్తించి ఖమ్మం వాస్తవ్యులు అప్పల నరసింహపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల సాహితీ వేత్త కన్నెగంటి వెంకటయ్య ,దాట్ల ప్రధానోపాధ్యాయులు బాల సాహితీ వేత్త కొమ్మవరపు కృష్ణయ్య, మోమి నాన్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రముఖ బాలసాహితీ వేత్త సయ్యద్ షఫీ, పాపకొల్లు ఉన్నత పాఠశాలకు చెందిన ఉరిమళ్ళ సునందలను తెలంగాణ సారస్వత పరిషత్తు కార్యదర్శి జుర్రు చెన్నయ్య, అద్యక్షులు ఎల్లూరి శివారెడ్డి, శాంతా బివసంత ట్రస్టు చైర్మన్ పద్మభూషణ్ డా. వరప్రసాద రెడ్డి చేతుల మీదుగా ప్రముఖ బాల సాహితీ వేత్తలు డా.పత్తిపాక మోహన్, గరిపల్లి అశోక్ ఆధ్వర్యంలో నగదు, మె మెంటో శాలువా లతో ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బాలసాహిత్య వేదిక, తెలుగు ఫోరం మిత్రులు , సాహితీ కారులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 25 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్ర బృందం



**వరంగల్ బ్యూరో, 25 మే (కెరటం న్యూస్):** కరీమాబాద్ బొమ్మల గుడి జంక్షన్ లోని సరస్వతి ఉన్నత పాఠశాలలో 1999- 2000 పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు,ముందుగా విద్యా పాఠాలు నేర్పిన గురువులు ప్రభాకర్ రెడ్డి. అశోక్. ప్రీతి. సుగుణ. ఉప్పలయ్య. మధుసూదన్. లక్ష్మీ.స్వరూప రాణి.శివ నాగ కుమార్. సుభాష్ ను ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్ర బృందం ఎంతో ఆనందంగా ఆత్మీయంగా అందరినీ పలకరించుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు, పాఠశాల అభివృద్ధికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీణవంక కిరణ్ కుమార్. రవ్వల ప్రభాకర్. శ్రీపాద శ్యాంసుందర్. డి కవిత. పి కౌసల్య. కృష్ణవేణి. వి స్వప్న. ప్రవీణ్. శ్రీలత. కే విజయలక్ష్మి. రాజేష్. సురేష్. నాగరాజు. రత్నాకర్.రామకృష్ణ. డి స్వప్న. స్వప్న కుమారి. స్వాతి. అనిల్. సంతోష్. శివయ్య. పద్మ. వాసవి. స్వాతి.శ్రీనివాస్. నవత. టి రజిత. టి స్వప్న. శ్రీదేవి. రజిని నాగమణి. సుజాత. సుమలత. సమతా భావన. స్కూలు అటెండర్ పారిజాతం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఘన సత్కారం



హైదరాబాద్ బ్యూరో, 25 మే (కెరటం న్యూస్): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ప్రముఖవేత్త బొల్లం లక్ష్మణ్ ఆధ్వర్యాన ఆదివారం పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీ రవిచంద్రను హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో లక్ష్మణ్,బొల్లం సాంబయ్య, దండు విజేందర్, రాజేష్, మోహన్ తదితర ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# ఎంపీ వద్దిరాజుతో కాపు ప్రముఖుల భేటీ



హైదరాబాద్ బ్యూరో, 25 మే (కెరటం న్యూస్): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో పలువురు కాపు ప్రముఖులు భేటీ అయ్యారు. కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్దన్, రాధా మిత్ర మండలి సీనియర్ నాయకులు అల్లుడు సాంబశివరావు, ప్రముఖ వ్యాపారవేత్త గంటా సాయి, సీనియర్ జర్నలిస్ట్ మేకల కళ్యాణ్ చక్రవర్తిలు ఎంపీ రవిచంద్రను ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సమకాలీన అంశాలపై ఇష్టాగోష్టిగా మాట్లాడుకుంటున్నారు.

# మాజీ మంత్రి హరీశ్ రావు తో ఎంపీ వద్దిరాజు ప్రెస్ మీట్



**హైదరాబాద్ బ్యూరో, 25 మే (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,బండారి లక్ష్మారెడ్డి, మాణిక్ రావు తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు వెంకటేష్, లక్ష్మారెడ్డి, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీతా, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవీప్రసాద రావులు హాజరయ్యారు.

# మీ రాక మాకెంతో సంతోషం

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**హైదరాబాద్ బ్యూరో, 25 మే (కెరటం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం నగరానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సిరిపురపు సుదర్శనరావు కలిసి తన మనుమరాలు అన్నప్రాసన వేడుకకు రావలసిందిగా ఆహ్వానించారు. సుదర్శనరావు-రమాదేవి దంపతుల కుమారుడు-కోడలు డాక్టర్ రంజిత్ కుమార్ - డాక్టర్ మౌనికల కూతురు మోక్షశాన్విశ్రీ అన్నప్రాసన వేడుక ఖమ్మం గట్టయ్య చౌరస్తాలోని సరిగమ హోటల్ లో ఈనెల 26వతేదీ (సోమవారం) ఉదయం 11గంటలకు జరుగుతుంది. ఈ సందర్భంగా సుదర్శన రావు ఖమ్మం బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్రను శనివారం కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు.

# దార బాలరాజు మృతికి కమల్ రాజు నివాళులు



**మధిర, 25 మే (కెరటం న్యూస్):** దార బాలరాజు మృతికి ఘన నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ కాంగ్రెస్ నాయకులు మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు ఇంటికి వెళ్లి బాలరాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరావు, భోగ్యం ఇందిర, చావా వేణు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, యన్నంశెట్టి వెంకట అప్పారావు, కూన నరేందర్ రెడ్డి, ఐలూరు ఉమామహేశ్వర్ రెడ్డి, పల్లపాటి కోటేశ్వరరావు, పరిస శ్రీనివాసరావు, చీదిరాల రాంబాబు, నాగులవంచ రామారావు, షేక్ జాన్ సైదా తదితరులు సంతాపం తెలిపారు.

# 2025 పాలిసెట్ లో త్రివేణికి స్టేట్ ర్యాంకుల పంట




**ఖమ్మం ఎడ్యుకేషన్, 25 మే (కెరటం న్యూస్):** శనివారం విడుదలైన తెలంగాణ పాలీసెట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయకేతనం ఎగురవేశారు. వీరిలో సరయు 120మార్కులకు గాను 109 మార్కులతో రాష్ట్రస్థాయి187వ ర్యాంక్, ప్రణవి 106 మార్కులతో 339వ ర్యాంక్, వెంకట వర్షిత్ 107 మార్కులతో 481 ర్యాంక్, చరిత 103 మార్కులతో 529 ర్యాంక్ శాహిస్త 99 మార్కులతో 1340 ర్యాంకు మాన్షిత 94.5 మార్కులతో 1357 ర్యాంకు హమ్సికా 91 మార్కులతో 1823 వ ర్యాంకు సాధించారు. ఈ ఫలితాలలో 100 పైన మార్కులు సాధించిన విద్యార్థుల నలుగురు 90 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది 5000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 11 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో అత్యున్నత ఫలితాలను సాధించగలిగెలా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా పాలిసెట్ లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు స్వీట్స్ తినిపించి పుష్ప గుచ్ఛం ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

# వడ్ల సెంటర్ నీ తనిఖీ చేసిన తాసిల్దర్



**నిర్మల్, 25 మే (కెరటం న్యూస్):** దిలావర్ పూర్ ,సాంగ్వి , బన్నపల్లీ , గుండంపల్లీ ప్రాంతాలలో వున్నటువంటి వడ్ల సెంటర్ తనిఖీ చేశారు. విషానికి వస్తె నిర్మల్ జిల్లా లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతుకు చేతికి వచ్చిన పంట పాడైపోయింది 120 రోజులు కష్టపడి పండిచి అమ్మే సమయం లో అకాల వర్షాలు పడి పంట మొత్తం పాడైపోయిందని రైతులు బాధ పడుతూ అవేదను వ్యక్తం చేశారు. దిలావర్ పూర్ తాసిల్దర్ ఈ రోజు అనగా ఆదివారం నాడు వడ్ల సెంటర్ నీ తనిఖీ చేశారు. రైతుల బాదను అర్థం చేసుకొని మీరు ఎలాంటి ఆందోళన చెందవద్దు . కొనుగోలు ప్రక్రియను తొందరగా అయ్యేలా చేస్తాం అంటూ రైతుల కు ధైర్యం చెప్పారు. మేము మొత్తం వరిని కొనుగోలు చేస్తాము, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అనగానే రైతుల తమ బాధను విడి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# 11 వ రోజు రిలే నిరాహార దీక్షను ఏటిఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తెల్లం రాములు ప్రారంభించారు



**బుట్టాయగూడెం, 25 మే (కెరటం న్యూస్):** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో పాల్గొన్న పట్ల రమేష్ రెడ్డి, కారం వాసు, సోదెం ముక్కయ్య, తెల్లం లక్ష్మణరావు. ఈ దీక్షకు సంఘీభావం తెలియజేస్తూ పూసం వెంకటేష్ ఆదివాసి హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా డీఎస్సీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో లో పాల్గొన్నారు వారు సున్నం శ్రీరాముల దొర, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు , వెట్టి వెంకటేష్, ఏం శ్రీను, తెల్లం పోచమ్మ జిల్లా వైస్ ప్రెసిడెంట్, కోటం సువర్ణ జిల్లా జాయింట్ సెక్రటరీ, సవలం దుర్గాప్రసాద్ , పూనెం చిన్న దుర్గారావు, సవలం రమేష్ , ఊరికే రవీంద్రబాబు, మడకం సీతామహాలక్ష్మి, దువ్వెల దుర్గారావు, నారం చంద్రబాబు,మొదలగువారు పాల్గొన్నారు.

# కార్పోరేట్ జ్యువెలరీ షాపులను ప్రభుత్వం నివారించాలని స్వర్ణకారులు డిమాండ్



**ముస్తాబాద్, 25 మే (కెరటం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జగదాంబ మార్వాడి కార్పొరేట్ జ్యువెలరీ షాపు ఏర్పాటు చేయవద్దని రైతు ఫంక్షన్ హాల్ లో స్వర్ణకారుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్రాల జిల్లా మండల అధ్యక్షులు హాజరై స్వర్ణకారుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్న చిన్న పట్టణ మండల కేంద్రాల్లో ఏర్పాటు జరుగుతున్న కార్పొరేట్ తరహా రాజస్థాన్ మార్వాడి దుకాణాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకూడదని స్వర్ణకారుల పొట్టన కొడుతున్న కార్పొరేట్ జువెలరీ గ్రామాలలో పట్టణాలలో ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం అనుమతులు రద్దు చేయాలని స్వర్ణకారుల పై జరుగుతున్న అక్రమ కేసులు రికవర్లను వెంటనే అరికట్టాలని జీవోను 272 ను సవరించే ప్రభుత్వం వెంటనే అమలు పరచాలి అని స్వర్ణకారు వద్దనే పుస్తె మట్టెలు చేయించే విధంగా ప్రభుత్వం ఆదేశాలు చేయాలని పుస్తె మట్టెలు రెడీమేడ్ అమ్మకాలను నిషేధించాలని. వాటిని మార్కెట్లో అమ్మకుండా చేయాలని స్వర్ణకారుల కులవత్తులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. స్వర్ణకార కులవృత్తులందరూ ఐక్యమతగా కలిసి స్వర్ణకారుల కులవృత్తులను కాపాడుకోవాలని అన్నారూ ఈ సందర్భంగా సీనియర్ హైకోర్టు అడ్వకేట్ రఘునాథ్ మాట్లాడుతూ స్వర్ణకార హక్కుల కోసం కలిసి పోరాడి సాధించుకోవాలని అన్నారు కార్పొరేట్ శక్తుల వల్ల కులవృత్తులు కనుమరుగవుతున్నాయని వారి జీవన ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు పాల్పడుతున్నారని ఈ ఆత్మహత్య అన్నిటికీ కారణం ప్రభుత్వాలే అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్వర్ణకార మండల అధ్యక్షులు చింతోజ్ బాలయ్య. హైకోర్టు న్యాయవాది సుజాత. సిసిఎల్ తెలంగాణ స్టేట్ జెంట్స్ సెక్రెటరీ కుమారస్వామి బుర్ర అభినయ్. డిఎల్ఎఫ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మార్వాడి సుదర్శన. టి యు జేఏసీ సెక్రెటరీ ఆంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు. రాష్ట్ర జిల్లా స్వర్ణకార సంఘ సభ్యులు మండల వివిధ గ్రామాల స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.

